



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 1 మే 2025 - పేజీలు 8





# అమరావతికి అదనపు భూ సేకరణ..!

అమరావతి రాజధాని నిర్మాణం పనులపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. మే 2వ. తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రానున్నారు. ఇక్కడ రూ. 1 లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, కొన్ని నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటికే ప్రధాని ఏ ఏ పనులకు ప్రారంభోత్సవం చేయాలి? పూర్తయిన ఏ భవనాలకు శంకుస్థాపన చేస్తారో. అధికారులు నిర్ణయించారు. ఇదిలా ఉండగా రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమవుతున్న తరుణంలో అదరపు భూసేకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం తెదేపా వర్గాల్లోనే చర్చోప చర్చలు సాగుతున్నాయి. 44 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం అసలుకే ఎసరు వస్తుందని తెదేపా వర్గాలు భావిస్తున్నాయి. దీనిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న రాజధాని ప్రాంత రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల మాట్లాడారు. ఇప్పటికే వేలకోట్ల నిధులు సేకరించడంతోపాటు కొన్ని నిర్మాణాలకు టెండర్లు కూడా పిలిచారు. ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపనలు, కొన్నిటికి ప్రారంభోత్సవాలు చేసిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని చెబుతున్నారు...

-గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

**వణుకుతున్న టీడీపీ కేడర్!**
- రాజధాని రైతులతో మాట్లాడిన చంద్రబాబు
- 44 వేల ఎకరాల భూమి అవసరమా?
- రైతుల్లో ఇంకా తెలగని అనుమానాలు
- లక్ష కోట్ల విలువైన ప్రజలకు రేపు ప్రధాని శంకుస్థాపన
- ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్న మెజార్టీ రైతులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని పనులపై పూర్తిగా ఫోకస్ పెట్టింది. రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమవుతున్న వేళ.. అదనపు భూ సమీకరణపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనతో టీడీపీ నేతల్లో గుబులు రేగుతోందని ప్రచారం జరుగుతోంది. పదేళ్ల క్రితం రాజధాని నిర్మాణం కోసం తీసుకున్న 34 వేల ఎకరాలు సరిపోదని కొత్తగా మరో 44 వేల ఎకరాలు సమీకరించడానికి చేస్తున్న ప్రయత్నంతో అసలుకే ఎసరు వస్తుందనే భయం టీడీపీ కేడర్ లో కనిపిస్తోందని అంటున్నారు. ఇదే విషయమై రాజధాని రైతుల్లోనూ అనుమానాలు ఉండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని మిగతా 3వ పేజీలో

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం



- పల్నాడు జిల్లా నుంచి 800 బస్సులు ఏర్పాటు
- అన్ని వసతులు కల్పించండి
- సమీక్ష నిర్వహించిన పల్నాడు జిల్లా కలెక్టర్

**నరసరావుపేట, మేజర్ న్యూస్** : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే నెల రెండో తారీఖున అమరావతి రాజధాని పురనిర్మాణ కార్యక్రమంలో పర్యటించనున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా నుండి 800బస్సులలో జనాలను చేరవేసే ప్రక్రియలో భాగంగా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. జిల్లా అధికారులు మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు సలహాలు అందజేశారు. ప్రతి బస్సులో మెడికల్ కెట్లతోపాటు ఒక ఆశా వర్కర్ ను కూడా ఉంచాలని ఆయన సూచించారు. అంతేకాకుండా బస్సులలో వచ్చే ప్రజలందరికీ అవసరమైన మంచినీటి వసతి, ఉదయాన్నే అల్పాహారం భోజనం వసతులు ఏర్పాటు చేయాలన్నారు. రేపు నుంచి నెల్లూరు భోజనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి పదింటికల్లా బస్సులను సమాయత్తం చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట మిగతా 3వ పేజీలో



## ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర రాజధాని అమరావతి పున:నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి మే 2 వ తేది అమరావతి రానున్న నేపథ్యంలో ప్రధాని పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విశ్వనాథం , జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు పరిశీలించారు. ప్రధాన వేదిక, పబ్లిక్, వీవీఐపీ, వీఐపీ గ్యాలరీల వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే. శ్రీనివాస రావు, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి రెవెన్యూ , పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అమరావతి పునః శంకుస్థాపనకు అందరూ అతిథులే

- గుంటూరు తూర్పు నుంచి 30 వేల మంది వెళ్లేందుకు సిద్ధం
- మంచి నీరు, మజ్జిగ, ఆహారపు సదుపాయాలు కల్పించండి
- కూటమి నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

అమరావతి పునఃశంకుస్థాపన అపూర్వ ఘట్టం రాష్ట్ర ప్రజలకు పెద్ద పండుగని, ఈ కార్యక్రమానికి అందరూ అతిథులేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రాజధాని పునః శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకుగాను గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే నసీర్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణంలో గుంటూరు కీలకపాత్ర వహించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి 30 వేల మందిపైగా తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ సదుపాయాలు కల్పించనున్నామని తెలిపారు. ఎవరికీ ఇబ్బందులు లేకుండా మంచి నీరు, మజ్జిగ, ఆహారం వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి వాహనాలు సిద్ధం చేశామని వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రముఖంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఒక సువర్ణ లిఖితమవుతుందని ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు.

## పర్యాటక రంగంలో నాలుగువేల మంది మహిళలకు ఉపాధి

**మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్**



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** పర్యాటక రంగంలో నాలుగువేల మంది మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ అన్నారు. బుధవారం తాడేపల్లి లోని మెప్మా ప్రధాన కార్యాలయంలో మెప్మా సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పర్యవేక్షణలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతా దృష్ట్యా మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు పలురకాల జీవనోపాధి ద్వారా పర్యాటక రంగంలో ఉపాధి కల్పనలకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు టూర్ గైడ్, ఫెసిలిటేటర్ , హౌస్ కీపింగ్, పారిశుధ్యం, క్లీనింగ్ నిర్వహణ, తృప్తి కాంటీన్స్, హోమ్ స్టే, ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీ, స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తుల ప్రదర్శనలు మరియు అమ్మకాలు, మహిళా మార్ట్, ఫుడ్ ట్రక్, గెస్ట్ హౌస్ కేర్ టేకర్, ఫ్రంట్ ఆఫీసు మేనేజ్మెంట్, ఫుడ్ అండ్ బేవరేజీ, సర్వీసెస్, స్ట్రీట్ ఫుడ్ వెండర్, నాచురలిస్ట్, వెహికల్ పార్కింగ్ నిర్వహణ, కార్యకలాపాలను చేపట్టేందుకు స్వయం సహాయక సభ్యులకు, మెప్మా సిబ్బందికి మెప్మా ప్రధాన కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్యాంక్ ఋణాలు ఇప్పించడం తో పాటు ఆసక్తి వున్న వారికి ఈ పర్యాటక రంగంలో ఉపాధి కొరకు ట్రైనింగ్ ఇచ్చి హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ అందజేసి సభ్యుల ఆర్థిక అభివృద్ధి కొరకు మెప్మా దోహదపడుతుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో పర్యాటక రంగంలో నాలుగువేల మంది సంఘ సభ్యులకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగం అధికారులు లజ్వతి నాయుడు, రాజ్యలక్ష్మి, పద్మారాణి, మెప్మా ఏఎండి ఎన్.వెంకటేశ్వరరావు, ఎస్ ఎం సి టి.రవికుమార్ లతో పాటు అమరావతి టూరిజం సర్క్యూట్ పరిధిలోని పెడన, మచిలీపట్నం, విజయవాడ, కొండపల్లి, మంగళగిరి కి సంబందించిన సీఎంలు, టీఈలు, టీఎల్ఎఫ్ లు, అధికారులు, స్వయం సహాయక సభ్యులు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగన్‌ది శవ రాజకీయమే కానీ సేవా రాజకీయం కాదు

**- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ**

**గుంటూరు జిల్లా మేడి దినపత్రిక సూర్య బ్యూరో**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిసరాల్లో గోడ కూలిన ఘటనపై ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ బుధవారం. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన హృదయవిదారకరమని, ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత మంగళవారం అర్ధరాత్రి సింహాచలంలో వర్షం బీభత్సం సృష్టించిందని, ఏడాదికోసారి చందనోత్సవం రోజు లభించే నిజరూప దర్శనం కోసం వేచి వున్న భక్తుల ఆనందాన్ని ఆవిరి చేస్తూ, ప్రాణాలను బలిగొనడం అత్యంత బాధాకరమన్నారు. రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద గోడ కూలి భక్తులు మృత్యువాత పడటంతో గుండెలు పిండేసే దృశ్యాలు, రోదిస్తున్న బంధువులు... అక్కడి వాతావరణం చెప్పలేని విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని, రాష్ట్ర హోంమంత్రి, జిల్లా కలెక్టర్, సీపీ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఇటువంటి ఈ విషాదంలో కూడా "జగన్ మార్క్ రాజకీయం" మొదలెట్టిందని, అయ్యో పాపం అనాల్సిన సందర్భంలో విమర్శలు మొదలు పెట్టడం, ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన ప్రమాదంతో, బాధితుల పట్ల దేశమంతా సానుభూతి చూపిస్తుంటే, జగన్‌రెడ్డి మాత్రం శవ రాజకీయం చేస్తున్నాడని, 21.5మి.మీ. వర్షపాతం వల్లే గోడ కూలినట్లు ప్రాథమిక సమాచారం ఉన్నా... ప్రభుత్వం ఏం చేస్తోంది? క్యూలైన్ ఎందుకు పెట్టారు? అంటూ ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణమన్నారు. భక్తుల ప్రాణాలు పోయినప్పుడు కూడా మౌనం పాటించలేని జగన్ వికృత రాజకీయం చూస్తుంటే భయం వేస్తోందన్నారు. ప్రకృతి విపత్తుల వంటి విషాద ఘటనలను కూడా రాజకీయం చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని, బాధిత కుటుంబాల బాధను రాజకీయ లబ్ధికోసం వాడుకోవడం శోచనీయమన్నారు. ఓ విషాదాన్ని కూడా ప్రభుత్వంపై దుష్ప్రచారానికి వేదికగా మార్చే వైఖరిని ప్రజలు ఎప్పటికీ క్షమించరని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. జగన్ సింహాచలం వెళ్లి బాధితులకు ఒక్కరూపాయి ఇవ్వకుండా సత్వర సహాయం చేసిన కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం నీచమన్నారు. జగన్‌ది శవ రాజకీయమే కానీ సేవా రాజకీయం కాదని, ఘటనపై ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల పరిహారం, గాయపడిన వారికి రూ.3 లక్షల పరిహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రమాదానికి కారణమైన నిర్మాణ లోపాలపై తక్షణమే విచారణకు ఆదేశించడం జరిగిందని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని మోహన్ కృష్ణ హెచ్చరించారు.



# కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసిన విఆర్ఏ

**నరసరావుపేట మేజర్ న్యూస్:** పేస్కేలు అమలు, అర్హులకు పదోన్నతులు తదితర సమస్యలు పరిష్కరించాలని విఆర్ఏ ల నిరసన విఆర్ఏ ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా పనిచేస్తూ, ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్న గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించడంలో నాటి నేటి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఏపి గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం కలెక్టరేట్ వద్ద సామూహిక రాయబారం, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థలో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న 20 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు చాలి చాలని వేతనాలతో పనిచేస్తున్న వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. 2018లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ 6,500 నుండి రూ 10,500 లకు వేతనం, డిఏ రూ 300 ఇచ్చారన్నారు. గత వైసిపి ప్రభుత్వం విఆర్ఎలకు వేతనం పెంచకపోగా డిఏకి విఆర్ఏ లు అనర్హులంటూ రికవరీ చేశారన్నారు.గ్రామం రైతులు ఎదుర్కొంటున్న భూమి సమస్యలు పరిష్కరించడంలో అధికారులకు చేదోడు వాదోడుగా ఉంటూ రాత్రి పగలు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక వేతనాలు పెరుగుతాయని, పదోన్నతులు




అమలు చేస్తారని ఆశించి భంగపడ్డారన్నారు. వీఆర్ఎలకు నిబంధనలకు విరుద్ధంగా నైట్ వాచ్మెన్, అటెండర్ డ్యూటీలు వేశారన్నారు. రీసర్వే పేరుతో ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేయాల్సి వస్తుందని టిఏ, డిఏ లు అమలు చేయడం లేదన్నారు. అదనపు పని భారానికి ఆర్థిక సమస్యలు కూడా తోడవడంతో వీఆర్ఎల కుటుంబాలు పస్తులతో గడపాల్సిన స్థితికి నెట్టబడ్డాయన్నారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ విఆర్ఏ లకు గత 8 ఏళ్ల నుండి వేతనాలు పెరగలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఎలకు 3 ఏళ్లుగా పే స్కేలు ఇస్తుందని మన రాష్ట్రంలో కూడా పే స్కేలు జీతాలు ఇవ్వాలని మంత్రులు అధికారుల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నా కనికరించడం లేదన్నారు. అర్హులైన విఆర్ఏ లు పదోన్నతి వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని పదోన్నతి కోసం ఎదురు చూస్తున్న వీఆర్ఎలకు వయోభారం పెరుగుతుందన్నారు. దళిత, గిరిజన మైనార్టీ,బడుగు బలహీన వర్గాలకు చెందిన వీఆర్ఎల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు బందగీ సాహెబ్ మాట్లాడుతూ అక్రమ డ్యూటీలను రద్దు చేసి, వాచ్మెన్లు, అటెండర్లు ఎక్కడైతే అవసరమో అక్కడ సీనియారిటీ ఉన్న విఆర్ఎలను శాశ్వత ప్రాతిపదికన నియమించాలన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పే స్కేలు అమలు, అర్హులైన వీఆర్ఎలకు వీఆర్వో గా పదోన్నతి ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఎలుగా నియమించాలని, అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20 శాతం, నుండి 70 శాతానికి పెంచాలన్నారు. అక్రమ విధులు రద్దు చేయాలన్నారు.అనంతరం కోటప్పకొండ రోడ్డులోని సిఐటియు కార్యాలయంలో జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల ముఖ్య నాయకులతో విస్తృత సమావేశం జరిగింది. వీఆర్ఏల సమస్యలు, భవిష్యత్తు కార్యక్రమాలు, రాష్ట్ర మహాసభలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరాజు, సత్తనపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, నరసరావుపేట డివిజన్ అధ్యక్షులు ఆనంద్ కుమార్, సిఐటియు నాయకులు సిలార్ మసూద్, అధిక సంఖ్యలో గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# అడిషనల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక జరిగే సమ్మె నోటీసు ను బుధవారం సాయంత్రం సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కే శకుంతల ను కలిసి సమ్మె నోటీస్ అందజేశారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందువలన మున్సిపల్ కార్మికులంతా సమ్మెలో పాల్గొనే విధంగా సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, జి దుర్గారావు, బి వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వివి జవహర్లాల్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు ఎం వెంకటేశ్వర్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# అమరావతి రాజధాని తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక

- ప్రధాని మోదీ పర్యటన జయప్రదం చేయాలి
- ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ
- మంగళగిరి పట్టణంలో కూటమి నాయకులు సన్నాహక సమావేశం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2వ తేదీన వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికి, ఆ సభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాలకు సంబంధించి సన్నాహక సమావేశం మంగళగిరి పట్టణంలోని నాంచారమ్మ చెరువు వద్ద గల శ్రీ భద్రావతి సమేత భావనా ఋషి స్వామి వారి కళ్యాణ మండపం నందు పెద్ద ఎత్తున జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు మంగళగిరి నియోజకవర్గం నుంచి కూటమి శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. శ్రేణులను, కార్యకర్తలను సమీకరించి తరలించే ఏర్పాట్లను నాయకులు చేయాలని సూచించారు. ప్రజల్ని చైతన్యపరచి అన్ని గ్రామాలు, వార్డులలోని కూటమి నాయకులు వారిని వెంట పెట్టుకుని సభకు తరలించే ఏర్పాట్లను వ్యక్తిగతంగా చేపట్టి విజయవంతానికి కృషి చేయాలన్నారు. అమరావతి రాజధాని తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధితో ఆదాయం మెండుగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నిర్మాణానికి శ్రమిస్తున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అమరావతికి తూట్లు పొడిచి, ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం లక్షల కోట్లు వెచ్చించి, ప్రధాని మోదీ గారి ఆధ్వర్యంలో పలు శంకుస్థాపనలు 2 వ తేదీన జరుగనున్నాయన్నారు. ప్రజా రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గముల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందన్నారు. మోదీ చేతుల మీదుగా జరిగే ప్రజా రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు అనుకున్న లక్ష్యం ప్రకారం పూర్తైతే, ప్రపంచం గర్వించే రాజధానిని ప్రజలంతా చూస్తారని చెప్పారు. అమరావతి రాజధాని ఫలాలు పేద వర్గాలకు అంది వారు సంతోషంగా జీవించేలా చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మార్కెట్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరి రావు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ భోగి కోటేశ్వర రావు, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగ పాటి వెంకట మారుతీరావు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్య దర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లపురం వెంకట్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనంజయరావు, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి విజమూరి ఆశాబాల, నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కంభంపాటి అనిల్ కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** మాచర్ల నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కంభం పాటి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం మాచర్ల పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, బంధువుల మధ్య కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు కూడా అనిల్‌కు శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త మాను శ్రీరామమూర్తి మాట్లాడుతూ అనిల్ జన్మదిన వేడుకకు హాజరవడం చాలా ఆనందంగా ఉందని అనిల్ యూనియన్ కి, ఆపదలో ఉన్న పేదవారికి చాలా సహాయ సహకారాలు అందించారని ఆయన రాబోవు రోజుల్లో ఎంతో అత్యున్నత స్థాయికి ఎదగాలని, ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. కంభంపాటి అనిల్ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకకు జర్నలిస్టులు రావడం చాలా ఆనందంగా ఉందని, శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ్ మూర్తి, జిల్లా నాయకులు పటాన్ జాన్ ఖాన్, మాగులూరి రాంబాబు, పులుసు శ్రీనివాస్ రెడ్డి, బాహటం శేషు, రూబేను పాల్గొన్నారు.

# అమరావతికి అదనపు భూ సేకరణ..!

(మొదటి పేజీ తరువాయి)

పిలిచిపించి మాట్లాడారు. కానీ, వారి అభ్యంతరాలు వినకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాల్సినది ఏదో చెప్పారంటూ విమర్శలు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని పనులపై పూర్తిగా ఫోకస్ పెట్టింది. వేల కోట్ల నిధులు సేకరించడంతో పాటు పనులకు టెండర్లు పిలిచి, కేంద్ర ప్రభుత్వం అనుమతులు సాధించి రాజధానిని పట్టాలెక్కిస్తోంది. ఈ విషయమై రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వంపై సానుకూలత కనిపిస్తోంది. అయితే ప్రభుత్వం ఈ జోష్ ఇలా కొనసాగించివుంటే ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు ఉండేది కాదని అంటున్నారు. పదకొండు నెలలుగా పనులు మొదలుకాకుండా కాలయాపన చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు కొత్తగా మరింత భూమి కావాలని సంప్రదింపులు మొదలు పెట్టడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలుత సమీకరించిన భూమిని అభివృద్ధి చేయకుండా కొత్తగా మళ్లీ భూ సమీకరణ అంటుండటంపై తెలుగుదేశం నేతలు వణికిపోతున్నారు. ఈ విషయంలో పార్టీ పునరాలోచన చేయకపోతే విపక్షానికి స్వయంగా అస్త్రం ఇచ్చినవారు అవుతామని పలువురు సీనియర్ నేతలు మదనపడుతున్నారు. అయితే తమ ఆలోచనలను పార్టీలో ఎవరికీ చెప్పుకోవాలో అర్థంకాక అంతర్గత సమావేశాల్లో తోటివారితో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ తమ ఫోకస్ మొత్తం రాజధానిపై పెట్టారని అంటున్నారు. వారి ప్రయత్నాలను స్వాగతిస్తున్న నేతలు.. కొత్తగా సమీకరణ అన్న విషయాన్ని మాత్రం ఆమోదించలేక పోతున్నారని అంటున్నారు. ఈ విషయమై రాజధాని రైతుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రాజధానికి సమీపంలో గన్నవరంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండగా, కొత్తగా మరో విమానాశ్రయడం కడతామనడంపై అభ్యంతరాలు వ్యక్తమవు తున్నాయి. కొత్తగా అంతర్జాతీయ విమానాశ్రయం కడతామనే తమ ప్రతిపాదనకు ఉమ్మడి రాష్ట్రంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఉదహరిస్తున్నారు. అయితే హైదరాబాద్-సికింద్రాబాద్ నగరాలకు శంషాబాద్ విమానా శ్రయానికి సుమారు 50 నుంచి 60 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయినప్పటికీ మరో విమానాశ్రయం లేకపోవడం వల్ల అంతదూరంలో కట్టడం, హైదరాబాద్ నగరం అటువైపు విస్తరించడంతో అభివృద్ధి చెందిందనే అభిప్రాయం ఉంది. కానీ, రాజధాని అమరావతికి గన్నవరం కేవలం 30 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుందని అంటున్నారు. అంతేకాకుండా రాజధానితో పాటు గన్నవరం విమానాశ్రయం అభివృద్ధికి గతంలో భూమి సమీకరించారు. అమరావతిని దృష్టిలో పెట్టుకునే గతంలో గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేశారని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు ఆ విమానాశ్రయం ఉండగా, మరో విమానాశ్రయం అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా రాజధాని నగరం ఇంకా రూపుదిద్దుకోలేదు. ఇప్పుడిప్పుడే ఆ దిశగా తొలి అడుగు పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న భూమి అభివృద్ధి చేయకుండా, కొత్తగా సమీకరణ అంటూ భారం పెంచుకోవడం ఎందుకని? టీడీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. అయితే అధిష్ఠానం వద్ద భయంతో ఎవరూ బహిరంగంగా నోరువిప్పడం లేదని అంటున్నారు. ముందుగా గతంలో సేకరించిన 34 వేల ఎకరాలను అభివృద్ధి చేసి ఆ తర్వాత అదనపు భూమిని సమీకరిస్తే బాగుంటుందని అంతర్గత చర్చల్లో చెప్పుకుంటున్నారు. అయితే పిల్లి మెడలో గంట కట్టేదెవరు? అన్నట్లు ఈ విషయాన్ని అధినేత చంద్రబాబుకు చెప్పే సాహసం ఎవరూ చేయడం లేదని అంటున్నారు.

## కులగణన ఆర్థిక సమానత్వానికి దోహదం

- నరేంద్ర మోడీ నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణనలో కులగణన కార్యక్రమం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదం చేస్తుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రగతికి, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే సంకల్పానికి కులగణన ఒక మార్గదర్శిగా మారుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక గొప్ప మార్పులకు సంకేతకంగా మారుతుందని, సామాజిక అసమానతలను చెరిపివేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి విప్లవానికి నాంది పలికారని, కులగణనతో ఇది మరింత ముందుకు వెళుతుందని పెమ్మసాని చెప్పారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కల్లా శభా స్థలికి చేరుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. సంబంధిత డీఎస్ఓ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులు ప్రతి బస్సులోనూ ఇద్దరు ప్రభుత్వ సిబ్బందిని ఇన్చార్జిల్ గా ఉంచాలన్నారు. కాకుండా సభాస్థలి వద్ద పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది ని ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వీటన్నిటికీ జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరేను నోడల్ అధికారిగా నియమించినట్లు అయినా తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి రూట్ మ్యాప్ ను పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ రాజా నాయక్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఎక్కువగా పెదకూరపాడు నియోజకవర్గ నుంచి ప్రజలను తరలించే విధంగా. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయ పరుచుకోవాలి అని సూచించారు. ప్రధానమంత్రి పర్యటన సంబంధించి పల్నాడు జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కాల్ సెంటర్ ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలోని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంటా నాగేశ్వరావుకు "గౌరవ డాక్టరేట్"




**నూజెండ్ల మేజర్ న్యూస్ :** విశాఖపట్నం ద్వారకా నగర్ లైబ్రరీ హాల్ నందు బుధవారం ప్రెస్ క్లబ్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ విద్యారంగంలో అనుసరిస్తున్న వినూత్న కార్యక్రమాలకు గాను నూజెండ్ల మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఘంటా నాగేశ్వరరావు ఎడ్యుకేషన్ అండ్ సోషల్ సర్వీస్ విభాగం నందు గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా వీరికి మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, మిత్రులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## దేశం గర్వించేలా మోదీ సభను విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణం, రఘురామ్ నగర్లో శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ కార్యాలయంలో మే రెండో తారీకు జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన గురించి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ ప్రోగ్రాం పరిశీలకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు తాత జయప్రకాష్ నారాయణలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశమైనా, రాష్ట్రమైనా రాజధాని తప్పనిసరి. రాజధాని ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధికి మార్గం ఏర్పడుతుందని, అమరావతి పేరు ప్రపంచమంతా వినిపించేలా, దేశం గర్వించేలా మోదీ సభను విజయవంతం చేద్దామని శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.మే 2న అమరావతిలో జరిగే ప్రధాని బహిరంగ సభ విజయవంతంపై కూటమి శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. కూటమినాయకులు, శ్రేణులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా.. అమరావతి పునర్నిర్మాణ వేడుకను విజయవంతం చేయాలన్నారు. రాజధాని నిర్మాణంతో రాష్ట్రానికి పరిశ్రమలు.. పెట్టుబడులు వచ్చి భూముల ధరలు పెరిగి ప్రజల జీవనచిత్రమే మారిపోతుందని చెప్పారు. అమరావతిలో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగసభ విజయవంతానికి కూటమిపార్టీల నేతలంతా కలిసికట్టుగా కృషిచేయాలని కన్నా కోరారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణం, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# యునిసెఫ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

## -మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూ

## - రెండు లక్షల మంది విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధితో పాటు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్ తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఏపీ ప్రభుత్వం, యూనిసెఫ్ మూడు ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్‌-ఎస్ డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్ డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (వైఎఫ్ఎస్ఐ), యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పీ2ఈ) కార్యక్రమాలను అమలు చేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి. యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే రెండు లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ సృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ యూపీ షిఫ్ట్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు,



నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్య గల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, యునిసెఫ్ ఏపీ, కర్ణాటక, తెలంగాణ ఫీల్డ్ ఆఫీస్ సీఎఫ్ వో జిలాలిమ్ బిర్హాను టఫెస్సే, ఫీల్డ్ ఆఫీస్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీకృష్ణ మదమంచి, యూనిసెఫ్ ఇండియా అడాలసెంట్ అండ్ యూత్ డెవలప్ మెంట్ స్పెషలిస్ట్ మానస ప్రియా వాసుదేవన్, స్టాక్ హెూల్మ్ డిజిటల్, ఏఐ, స్ట్రాటజీ, ఆఫీస్ ఆఫ్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్ రవితేజ బాలే, ఏపీ కర్ణాటక, తెలంగాణ యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్స్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దాహం తీర్చండి మహాప్రభో..

- నీళ్ల కోసం విలవిల
- నాలుగు రోజులుగా రాని నీళ్ళు
- మురళినగర్లో నీటి ఏద్దడి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**



సత్తెనపల్లి మండలం మురళి నగర్ వాసులు నీటి కష్టాలు అన్నీ



ఇన్ని కావు. ఎన్నికల సమయంలో నీటి సమస్యను తీరుస్తామని అనేక హామీలు ఇచ్చిన రాజకీయ పార్టీలు గెలిచిన తర్వాత ఏ రాజకీయ నాయకుడు మా దగ్గరకు రావటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే వేసవికాలం వచ్చే కొద్దీ మా కష్టాలు మరింత వర్ణాతీతంగా ఉంటాయి అంటున్నారు. గత ఏడాది ఎన్నికల సమయంలో మా ఓట్లు వేయించుకునేందుకు కొందరు రాజకీయ నేతలు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈసారి అడిగినా గాని టాంకర్ లేవు పాడైపోయాయి అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కూడా గతంలో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి కుళాయి ఇస్తామని హామీ ఇచ్చిన, హామీలు నెరవేరని పరిస్థితి ఉంది. నందిగామ గ్రామానికి సంబంధించిన తెలుగుదేశం నాయకులను నందిగామ గ్రామ సర్పంచ్ ని కలిసి విన్నవించిన వారానికి ఒకసారి మాత్రమే నీటి విడుదల చేస్తున్నారని రెండు మూడు బిందెలు వస్తే పట్టుకొని అవే నీటిని వారం మొత్తం వాడుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని స్థానిక మురళి నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే మా నీటి కష్టాలు తీర్చాలని కోరారు.లేదా ట్యాంకర్ ల ద్వారా అయినా నీటిని సరఫరా మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు మురళినగర్ వాసులు.

## అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపనను జయప్రదం చేయండి

### ● డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్:**

భారత భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా మే రెండవ తేదీన జరగబోవు అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ పిలుపు నిచ్చారు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో మండల అధ్యక్షుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం భారత ప్రధాని నరేంద్ర మోడీ అమరావతికి విచ్చేయుచున్న సందర్భంగా మన జిల్లా తరపున ప్రతి మండల నుంచి అధిక సంఖ్యలో నాయకులను, కార్య కర్తలను అభిమానులను భారీ సంఖ్యలో ఈ బహిరంగ సభలో పాల్గొనే విధంగా చేసి, ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కండువాలతో, జండాలతో, జయజయ ధ్వానా లతో ఎటువంటి చూసిన కాషాయ మయంగా సభా ప్రాంగణం నిండిపోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ జైన్ ఒకటవ మండల అధ్యక్షులు లక్ష్మణ్ రెండో మండల అధ్యక్షులు పురుషోత్తం నాలుగవ మండల అధ్యక్షులు రామకృష్ణ ఐదవ మండల అధ్యక్షులు శ్రీను 6 మండల అధ్యక్షులు పవన్ కుమార్ ఏడవ మండల అధ్యక్షులు లక్ష్మణ్ 8వ మండల అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 50శాతం వడ్డీ రాయితీని వినియోగించుకున్న పులివర్తి శ్రీనివాస్ అభినందనీయుడు

### ● నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



ఆస్తి పన్నును ఏక మొత్తంలో 2025-26 సంవత్సరానికి పన్ను చెల్లింపులు, పాత బకాయిలను చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకున్న న్యాయవాది పులివర్తి శ్రీనివాస్‌ను అభినందించిన నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర. బుధవారం పులివర్తి శ్రీనివాస్ తన వ్యక్తిగత ఆస్తులకు సంబంధించిన 10 అసెస్మెంట్లకు గాను రూ.1,50,000 మరియు పాత బకాయిలను చెల్లించి, సదరు రసీదులను మేయర్‌కి ఆయన ఛాంబర్ నందు అందజేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఇప్పటికే నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వం అందించిన 5 శాతం రాయితీని వినియోగించుకున్నారన్నారు.ఈ సందర్భంగా ఆయన గత ఆర్థిక సంవత్సరం బకాయిలను చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని కూడా ఆయన తిరిగి పొందారన్నారు. ఈ సందర్భంగా నేడు ఆయన చెల్లించిన బకాయిలకు మొత్తం 20 వేల రూపాయలు మేర రాయితీ పొందారన్నారు.

## పారిశ్రామికవేత్త సరికొండ రామరాజుకు బెస్ట్ బిజినెస్ మ్యాన్ అవార్డు




**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, పారిశ్రామికవేత్త సరికొండ రామరాజు బెస్ట్ బిజినెస్ మ్యాన్ అవార్డు అందుకున్నారు. ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 40 మంది ప్రముఖులకు బుధవారం విశాఖపట్టణం లైబ్రరీ హాల్ లో జరిగిన కార్యక్రమంలో అవార్డులు అందజేశారు. అందులో భాగంగా పారిశ్రామిక వేత్త సరికొండ రామరాజు ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ ఔకట్ కుమార్, అనన్య సాయుల చేతుల మీదుగా బెస్ట్ బిజినెస్ మ్యాన్ అవార్డును అందుకున్నారు. బెస్ట్ బిజినెస్ మ్యాన్ అవార్డు అందుకున్న పారిశ్రామిక వేత్త రామరాజుకు పలువురు అభినందనలు తెలిపారు.

# సత్తెనపల్లి నుండి సత్తెమ్మ తల్లి గుడికి ప్రత్యేక బస్సు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

సత్తెనపల్లి ప్రజలు, భక్తుల కోరిక మేరకు సత్తెనపల్లి నుండి సత్తెమ్మ తల్లి గుడి వరకు సత్తెనపల్లి డిపో నుండి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జి. వి.ఎస్.వి.వి కుమార్ తెలిపారు. కేవలం ఆదివారం మాత్రమే ఈ బస్ సర్వీస్ అందుబాటు లో ఉంటుందని ప్రయాణికులు గమనించాలన్నారు. ఈ బస్సు క్రోసూరు, అచ్చంపేట మీదుగా సత్తెమ్మ తల్లి గుడి వరకు వెళుతుందని వివరించారు. ఆదివారం ఉదయం సత్తెనపల్లిలో ఎనిమిది గంటలకు బయలుదేరుతుందని, తిరిగి సత్తెమ్మ తల్లిగుడి వద్ద నుండి సత్తెనపల్లికి సాయంత్రం 3:30 గంటలకు బయలుదేరుతుందని తెలియజేశారు. కావున ప్రయాణికులు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# అంకితభావంతో పనిచేసిన జోసఫ్ కెనడి అభినందనీయుడు

## ▶▶ జిల్లా పరిషత్ చైర్మన్ క్రిస్టినా ప్రశంసన



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

వృత్తి పట్ల అంకితభావం ఇచ్చిన పనిని బాధ్యతతో నెరవేర్చి మంచి పేరు తెచ్చుకున్న జోసఫ్ కెనడి శేష జీవితాన్ని ఆనందమయంతో గడపాలని, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సూర్యపాగ జోసఫ్ కెనడి కి బుధవారం జరిగిన వీడ్కోలు అభినందన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .సమావేశానికి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కూచిపూడి మోహన్ రావు అధ్యక్షత వహించారు. చైర్పర్సన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తక్కువ మాట్లాడి ఎక్కువగా పని చేసే వ్యక్తిగా కెనడి పేరు తెచ్చుకున్నారని, ఆయనను సహచర ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మరో అతిథి డిప్యూటీ సీఈవో కె. కృష్ణ మాట్లాడుతూ 36 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని ప్రశంసించారు. ఆయన తన వృత్తిని దైవంగా భావించారని తెలిపారు. ఎకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్ మాట్లాడుతూ మంచికి మారుపేరుగా ఉద్యోగులలో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆయన సేవలు ఆదర్శనీయ మన్నారు. ఏవో రత్నబాబు, ఉద్యోగులు నాగభూషణం, శ్రీనివాసరావు, జిలాని, సుబ్బారావు సహచర ఉద్యోగులు బంధుమిత్రులు మాట్లాడారు. ఈ సందర్భంగా కెనడి, లక్ష్మీప్రసన్న దంపతులను పూలమాలలు శాలువాలు బొకేలతో ఉద్యోగులు బంధుమిత్రులు ఘనంగా సత్కరించారు. తనను ఘనంగా సత్కరించిన అందరికీ జోసఫ్ కెనడి కృతజ్ఞతలు తెలిపారు.

# కాలువ పనులను వేగవంతంగా చేయించాలని కోరిన బ్రాహ్మణపల్లి వాసులు



**వినుకొండ, మేజర్ న్యూస్:**

బ్రాహ్మణపల్లి వితం రాజు పల్లి మధ్యలో ఉన్న మైనర్ ఇరిగేషన్ కాలువ రిపేరు పనులు వెంటనే మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ కి మెమోరాండం వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి రోడ్డు నుండి నరస రావుపేట రోడ్డు (తార రోడ్డు) వరకు ఒక కిలోమీటర్కు పైగా కాలువ రెండు వైపులా కంప చెట్లు మేలిసి, రహదారి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు, దీనిపై అధికారులకి అర్జీలు పెట్టిన తరువాత ఇటీవల రెండు వైపుల సర్వే చేసి హద్దులు నిర్ణయించడం జరిగింది. ఎల్ఐసి అధికారులు నాలుగున్నర లక్షలు అంచనా ఏసి పై అధికారులకు పంపామని తెలియజేశారు, సుదీర్ఘకాలం నుండి కాలవ మరమతులకు నోచుకోక పోవడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు వినుకొండ మండల తాసిల్దార్ కి అర్జీ ఇవ్వటం జరిగింది. ఆయన మాట్లాడుతూ తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, రైతులు పగడాల చినకోటిరెడ్డి, కంఠ రంగారావు, యాదల శంకర్రావు, నిసంకి వెంకటేశ్వర్లు, గాయం చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వావిలాల జీవితం నేడు రాజకీయ నేతలకు ఆదర్శప్రాయం కావాలి

## ▶▶ డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు మేజర్ న్యూస్ :**

పద్మభూషణ్ అవార్డు గ్రహీత స్వాతంత్ర్యసమర యోధులు కీర్తి శేషులు వావిలాల గోపాలకృష్ణయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని వారి నిడారంబరత, నిజాయితీ, త్యాగ నిరతని నేటి రాజకీయ నేతలు అలవర్చుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ రాత్రి కీఎశేఎం గోపాలకృష్ణయ్య 22వ వర్ధంతిని పురస్కరించుకుని శాసనసభ్యులు నాడు - నేడు అనే అంశంపై చర్చా గోష్ఠి గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రధాన వక్తగా హాజరైన డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ వావిలాల గోపాలకృష్ణయ్య ఆంధ్ర గాంధీగా తెలుగు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. నెహ్రూ, గాంధీల ఉదార భావజాలాన్ని సోషలిస్ట్, లౌకిక దృక్పథాన్ని అన్ని రాజకీయ పార్టీలు ముందుకు తీసుకువెళ్లాలన్నారు. తెలుగు ప్రజలు ధనస్వామ్యానికి బలమైన ప్రత్యామ్నాయ రాజకీయాలను కోరుకుంటున్నారని వివరించారు. నేటి రాజకీయాల్లో వావిలాల లాంటి నిజాయితీపరులకు అవకాశం, మద్దతు కల్పించడం లేదన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వావిలాల గోపాలకృష్ణయ్య తన 13వ ఎటనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, 1952 నుండి వరుసగా స్వల్ప వ్యయం తో శాసన సభ్యునిగా 4 సార్లు ఎన్నికైనారని, జీవితం అంతా పేద ప్రజల అభ్యున్నతి కోసం ,సమాజ పురోగమనం కోసం కృషి చేశారని, నాగార్జునసాగర్ నిర్మాణంలో, గ్రంథాలయ ఉద్యమంలో, తెలుగు భాష అభివృద్ధిలో, మద్యపాన నిషేధ ఉద్యమంలో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో కీలక భూమిక వహించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. నేడు తెలుగు రాష్ట్రాలలో శాసనసభ్యులు 30 కోట్లకు పైగా వ్యయం చేసి గెలిచిన అనంతరం అత్యధిక అవినీతి పరులుగా మారుతున్నారని, సహజ వనరుల దోచుకుంటున్నారని ఇసుక, మద్యం, గనులు, అధికారుల బదిలీలు ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని అన్నారు. మన దేశ లోక్ సభలో 46 శాతం మంది సభ్యులు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులు కూడా 79 శాతం క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, 90 శాతం పైగా కోటీశ్వరులు అని దేశంలో అత్యధిక ఎన్నికల వ్యయం జరుగుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో చట్టసభలకు పోటీ పడుతున్న వారు కేవలం 500 ధనిక కుటుంబాలు మాత్రమే అని ముఖ్యమంత్రి పదవికి 2,3 కుటుంబాలు మాత్రమే పోటీపడే స్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ వావిలాల సంస్థను పునర్జీవనం చేసి బహుముఖ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. భారతదేశంలో 1937 నుండి 1990 వరకు జరిగిన ఎన్నికలలో ధన ప్రభావం తక్కువగా ఉండేదని, నిజాయితీగల నాయకులు విలువలను ఆచరించే వారని తెలిపారు. నేడు రాజకీయాలలో ఏమాత్రం అవగాహన లేనివాళ్లు కేవలం అర్ధ బలంతో చట్టసభలకు ఎన్నికవుతున్నారని, మన లోక్ సభలో 543 మంది లో 400 మందికి పైగా శతకోటీశ్వరులు ఉన్నారన్నారు. 1991 నుండి అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా విద్య, వైద్యం, రాజకీయాలు కార్పొరేటీకరణకు ప్రైవేటీకరణలకు మారినాయన్నారు. భారతదేశంలో ఎన్నికలలో ధన ప్రభావం తగ్గించడానికి దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. నాడు విశ్వవిద్యాలయ నుండి కళాశాలల నుండి విద్యార్థులు రాజకీయాలలో ప్రవేశించి బలమైన రాజకీయ నాయకులుగా ఎదిగే వారని నేడు బడా పారిశ్రామికవేత్తలు, బడా కాంట్రాక్టర్లు, వివిధ రకాల మాఫియాలను ప్రోత్సహించేవారు రాజకీయాల్లోకి వస్తున్నారని తద్వారా రాజకీయాలు అవినీతిమయంగా మార్చినారన్నారు. వావిలాల గోపాలకృష్ణయ్య మనవడు వావిలాల సంస్థ సంయుక్త కార్యదర్శి ,హైకోర్టు న్యాయవాది మన్నవ షోడేకర్ ప్రసంగిస్తూ 1989 నుండి 2002 వరకు వావిలాల గారితో పయనించానని ఎందరో దేశ ప్రముఖులతో పరిచయం అయ్యానని తెలిపారు. తన విద్యాభివృద్ధికి వావిలాల ఎంతో అండగా ఉండి తోడ్పడినారని వివరించారు. వావిలాల అడుగుజాడల్లో నేటి రాజకీయ నాయకులు పయనిస్తేనే సమాజ అభివృద్ధి జరుగుతుంద న్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి ఏ ఆర్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో వావిలాల గోపాలకృష్ణయ్య కీలకమైన పాత్ర పోషించారన్నారు. సత్తెనపల్లి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ ప్రసంగిస్తూ నేడు ఉన్న శాసనసభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యని రోల్ మోడల్గా తీసుకుని కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టీ ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, హిందూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా. డిన్ .దీక్షితులు, అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ ఓ. నారాయణ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. చర్చ గోష్ఠి ప్రారంభించే ముందు వావిలాల గోపాలకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఏపీ కమ్మ సేవా సమైఖ్య ట్రస్ట్ ఆవిర్భావం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



నగరంలోని రాయల్ బాంకెట్స్ హాల్లో బుధవారం కమ్మ ప్రముఖుల సమావేశం జరిగింది. సమావేశానికి ప్రముఖులు గూడూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమైఖ్య పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ట్రస్ట్ కు గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావు, అధ్యక్షులుగా మండవ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి గా కొత్తపల్లి రమేష్ చంద్ర, కోశాధికారిగా గూడూరి నాగ కోటేశ్వరరావు, కార్యదర్శి గా సూరపలేని స్వరూపారాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు గూడూరి మాట్లాడారు. రాష్ట్రంలో కమ్మ సామాజిక వర్గంలో రాష్ట్రంలో సేవా భావంతో పనిచేస్తున్న ప్రముఖులు అందరం సమావేశమై లేని వాళ్ళకి, ఉన్న వాళ్ళం సహాయం ఎలా చేస్తే అట్టడుగున ఉన్నవారు పైకి ఎలా వస్తారనే విషయాలను చర్చించడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, క్రీడారంగంలో ఉన్నవారికి ట్రస్ట్ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విజయవాడ గ్రేటర్ కమ్మవారి సేవా సమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మవారిలో ఉన్న పేద పిల్లలకు సహాయం చేయాలని పెనమలూరులో ఎనిమిది సంవత్సరాల నుంచి కమ్మవారి సేవా సమితి గ్రేటర్ అధ్యక్షులుగా ఉంటూ సంవత్సరానికి 150 మంది పిల్లలను చదివిస్తున్నామన్నారు. గూడూరు సత్యనారాయణ హైదరాబాదులో కాకతీయ విద్యా ట్రస్ట్ ఏర్పాటు చేసి 12 హాస్టల్స్ నడుపుతున్నారని, పిల్లలకు ఖర్చు లేకుండా చదివించాలని ఆంధ్ర, తెలంగాణలో 100 హాస్టల్స్ కు తీసుకువెళ్లాలని ఆయన నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యులు అక్కినేని ముని కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా కమ్మ సేవ సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతిరావు, కమ్మ ప్రముఖులు మందలపు జగదీష్, గుమ్మడి రామకృష్ణ, గద్దె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు



**వినుకొండ, మేజర్ న్యూస్**

అతి పురాతనమైన కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు అక్షయ తృతీయ ఉత్సవ వేడుకలు ఆలయ కార్యనిర్వాహక నిచ్చున్నదానా ప్రధాన సేవకులు జాజులు మాల్యాద్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తెల్లవారు జామున నాలుగు గంటల 15 నిమిషాలకు శ్రీ స్వామి అమ్మవార్లకు పంచసూక్తములతో అభిషేక కార్యక్రమం నిర్వహించి అనంతరం స్వామికి చందనోత్సవాన్ని నిర్వహించడం జరిగింది అత్యంత పవిత్రమైన వసంత ఋతువులో అక్షయ తృతీయ కార్యక్రమాన్ని శ్రీమహావిష్ణువు కి ప్రీతిపాత్రమైన ఈరోజు చేసే వ్రతమైన జపమైన దానమైన అక్షమైన ఫలితాలను ఇస్తాయని భవిష్యత్తుల పురాణం చెబుతుంది అక్షయమంటే నాశనం లేనిది త్రేతా యుగం ఉగాదిగా పరశురామ జయంతి శ్రీహరి వరాహవతారంలో కిరణ్యకశివుడ్ని వధించిన రోజు కూడా ఈరోజు ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ న్యాయవాది ఎక్స్ ఏ జి పి మరియు ఏపీఎస్ఆర్టీసీ టిడిపి కార్మిక పరిషత్ గౌరవ అధ్యక్షులు పొట్లూరి సైదారావు ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వమాత గోసంరక్షణ ఆశ్రమ స్లాబ్ నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొట్టడం జరిగింది వారు మాట్లాడుతూ నిత్య అన్నదానం జరుగుతున్నటువంటి ఏకైక లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఇటువంటి ఆశ్రమ నిర్మాణ పనులను రాబోయే రోజుల్లో క్షేత్రంగా ఆవిర్భావిస్తుందని గిరిప్రదక్షిణ కార్యక్రమాలకు ప్రారంభ వేదికగా కూడా ఆశ్రమం ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ఇక్కడ ఆలయ సేవకులు పనిచేస్తున్నారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు అదే విధంగా అదేవిధంగా చీఫ్ విత్ ఎమ్మెల్యే ఆఫీస్ నుండి జీవీ రమణ పీవీ సురేష్ ప్రత్యేకంగా పాల్గొని ఆశ్రమ నిర్మాణమునకు కొబ్బరికాయ కొట్టడం జరిగింది వారు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన ఈ దేవస్థానంలో జరుగుతున్న పనులు భవిష్యత్తులో వినుకొండ పట్టణ ప్రజలకు ఆధ్యాత్మిక సనాతన లైబ్రరీని ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయంగా వారు పేర్కొన్నారు అనంతరం అన్నదానం విచ్చేసిన భక్తులకు ఆలయ సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జాజుల మాల్యాద్రి పొట్లూరు సైదారావు జీవీ రమణ పివి సురేష్ బాబు బద్దిక నరసింహారావు మహిళా భక్త బృందం ఏటుకూరి కృష్ణవేణి పిడతల రమ జనసేన మహిళ నాయకురాలు ఉషా సరోజనమ్మ విష్ణుకుండి నగర్ మహిళా భక్త బృందం పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం బాలికలకు బంగారు భవిష్యత్తు



**నూజండ్ల మేజర్ న్యూస్:**

ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా కిశోర వికాసం ప్రోగ్రాం ద్వారా చేయూతనివ్వనున్నట్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం నాగరాజు కుమారి అన్నారు. బుధవారం మండలంలోని ఐనవోలు సచివాలయం లో కిషొరివికాసం ప్రోగ్రామ్ సమ్మర్ స్పెషల్ యవర్న స్ క్యాంప్ లు నిర్వహించాలని ఐసీడీస్ సీడీపీఓ ఎం.అనురాధ ఆధ్వర్యం లో ఎం ఎస్ కె ,AWT, ఎం ఎల్ హెచ్ డబ్ల్యు, ఆశా వర్కర్లు, వి ఓ ఏ లను కమిటీ చేసి కిషోర్ బాలికలను గ్రూప్ లు చేసి వాళ్ళకి ఏవర్న స్ కల్పించాలని సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ కిశోర వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని,ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి,భార్గవి పాల్గొన్నారు,అంతేకాక కిషోరిబలికలు ,వారి తల్లితండ్రులు, పాలు కొన్నారు .

# హలో ఏపీ - ఛలో అమరావతి

## పోస్టర్లు విడుదల చేసిన జనసేన శ్రేణులు

**గుంటూరు మేజర్ న్యూస్:**



ఐదేళ్ళ వైసీపీ నిరంకుశ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అజరామర అభివృద్ధి దిశగా అడుగులేస్తుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మే 2 శుక్రవారం నాడు ప్రధాని మోదీ అమరావతి రానున్న నేపథ్యంలో హలో ఏపీ - ఛలో అమరావతి పోస్టర్లను అయన కూటమి నేతలతో కలిసి బుధవారం శ్రీనివాసరావుతోటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోదీ సభకు సంభందించి ఆహ్వాన ప్రతులను ప్రజలకు అందించారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ అమరావతి రాజధానిపై వైసీపీ చేసిన విషపూరిత కుట్రలను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరన్నారు. రాష్ట్రం కోసం తమ పచ్చటి పంట పొలాలను త్యాగం చేసిన రైతులకు వైసీపీ ప్రభుత్వం క్షణక్షణం నరకం చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతిని ప్రతీ ఆంధ్రుడు గర్వపడేలా అభివృద్ధి చేసేం దుకు ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ వివిధ స్థాయిల్లో సుమారు లక్ష కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంఖుస్తాపన చేసేందుకు రాష్ట్రానికి రావటం శుభపరిణామమన్నారు ఆంధ్రుల ఆత్మ గౌరవానికి , ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికేందుకు ప్రజలు అమరావతి తరలి రావాలని ఆళ్ళ హరి ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు షేక్ మెహబుబ్ బాషా, కోలా అంజి, వడ్డే సుబ్బారావు, నందూరి స్వామి, పసుపులేటి నరసింహారావు, ఇల్లా శేషు, పట్టంశెట్టి చిట్టీ, పోతురాజు, స్టూడియో బాలాజీ, జక్కా రాఘవులు, పడిసిపోగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని పునః ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి

## -టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన

**మంగళగిరి,మేజర్ న్యూస్:**



అమరావతి రాజధానిలో మే రెండవ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే అమరావతి పునః ప్రారంభానికి అమరావతిలోని 29 గ్రామాల ప్రజలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తుల నాగరాజు ఆఫీసులో బుధవారం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గతంలో రాజధాని నిర్మాణం కోసం ఎంతో కృషి చేస్తే వైసీపీ ప్రభుత్వం రాజధానిని తీసివేయాలని దానిలోని సామాగ్రిని దారి మళ్లించారని విమర్శించారు. రైతులు 33 వేల ఎకరాలు రాజధాని నిర్మాణం కోసం ఇస్తే మహిళలు, రైతులు అని కూడా చూడకుండా వారిని కొట్టించి అక్రమ కేసులు బనాయించారన్నారు. రాజధాని తెస్తామని మంత్రి నారా లోకేష్ శపథం చేసి నేడు మాట నిలుపుకున్నారని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన నిధులే కాకుండా రెండో తేదీన ప్రారంభంలో అదనంగా నిధులు ప్రకటిస్తారని అది మీరే చూస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజధాని నిర్వీర్యం చేయాలని మూడు రాజధానులను తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. కేంద్రం నుంచి మూడు రాజధానులు అంటూ నిధులు తెచ్చి దారి మళ్లించారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల నాగరాజు, కొల్లి వెంకటరామయ్య చౌదరి, రుద్రు శ్రీనివాస్, మర్రి యేసుబాబు, తెలుగు యువత నాయకులు తోట శ్రీను బాబు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

## జడ్పీ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా

**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

శ్రీ పోలయ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబూరు పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా అన్నారు. బుధవారం మండల పరిధిలోని నంబూరు గ్రామం జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ప్లాటినం జూబ్లీ భవన ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సంఘ అధ్యక్షులు ఈమని ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. నూతన భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చదువుకున్న స్కూలుకి తిరిగి ఏదో ఒకటి చేయాలన్న గొప్ప ఆలోచన రావటం మంచి పరిణామం అన్నారు.. దాతల సహకారంతో సుమారు రూ.50 లక్షల వ్యయంతో భవనం నిర్మించిన పూర్వ విద్యార్థుల సంఘం చేసిన కృషిని అభినందించారు. భవన నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలను జడ్పీ చైర్మన్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు వాసా మాణిక్యాలరావు, ప్రధాన కార్యదర్శి నంబూరు నాగేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ కుర్రా కృష్ణ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ బోడపాటి శంకర్రావు, మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణమూర్తి, శంకర రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కొండయ్య, సీనియర్ పూర్వ విద్యార్థులు అంజిరెడ్డి మాస్టారు, గాడికో సర్వారెడ్డి, గాదే పిచ్చి రెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# అనుగురాజు యాదవ్ విగ్రహ భూమి పూజ

## కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనమండలి సభ్యులు, టీటీడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి, యువ నాయకులు యరపతినేని నిఖిల్

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని గంగమ్మ దేవాలయం ఎదురు అలనాటి అఖండ పల్నాటి రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి అనుగురాజు యాదవ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు, టి టీ డి పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి, యువ నాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు యరపతినేని నిఖిల్ మాట్లాడుతూ..ఎంతో చరిత్ర కలిగిన అనుగురాజు యాదవ్ విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చినటువంటి టీటీడి బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తికి, పలు హోదాల్లో ఆశీలులైన పెద్దలకి, గురజాల నియోజకవర్గం కుటుంబ సభ్యులందరికీ, యాదవ సోదరులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలన్నారు. ఎంతో చరిత్ర కలిగిన అనుగురాజు యాదవ్ విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపన పిడుగురాళ్ల పట్టణంలో జరుపుకోవటం ఆనందదాయకం, త్వరలోనే ఈ విగ్రహ ప్రతిష్టను జరుపుకుందాం అన్నారు. అనుగురాజు యాదవ్ జీవిత చరిత్ర ఏ విధంగా పల్నాడు ప్రాంతంలో ఆదర్శంగా నిలిచారో, ఏ విధంగా పలనాడు ప్రాంతానికి మూల పురుషుడిగా నిలిచారో, పల్నాడు చరిత్రలో భాగమై చరిత్రలో నిలిచిపోయారన్నారు. 11వ శతాబ్దంలో ఈ పల్నాడు ప్రాంతంలో ఒక సమర్థుడైన వ్యక్తి, గొప్ప మనస్తత్వం గల వ్యక్తి అనుగురాజు యాదవ్, ఆయన మంచి మనస్తత్వాన్ని చూసి మెచ్చుకుని దొండ రాజు తన కుమార్తెను అనుగురాజు యాదవ్ కి ఇచ్చి వివాహం జరిపించి ఈ పలనాడుని పరిపాలించమని చెప్పటం జరిగింది. ఆనాడు పల్నాడు ను స్థాపించి పరిపాలించిన గొప్ప వ్యక్తి అనుగురాజు, విలువలతో కూడిన పరిపాలన, ఆదర్శవంతమైన పరిపాలన, పల్నాడు చరిత్ర ఒక గొప్ప చరిత్రగా చరిత్ర పుటల్లో ఆ



చరిత్రను భావితరాలకు తెలియజేయటానికి,ముందుకు తీసుకెళ్లడానికి పెద్దలందరూ సహాయ సహకారాలతో ఈ విగ్రహ ప్రతిష్టను జరుపుకుందాం అన్నారు. రాబోయే తరాలకు పల్నాడు చరిత్రను తెలియజేసేందుకు పుస్తక రూపంలో ప్రచరించి, చరిత్రను ఇంకా ముందుకు తీసుకెళదాం అన్నారు. బ్రహ్మనాయుడు కూడా అనుగురాజు యాదవ్ స్ఫూర్తితో పరిపాలనను ముందుకు తీసుకెళ్లాడ న్నారు. మాజీ శాసనమండలి సభ్యులు

టీటీడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ..11వ శతాబ్దంలో జరిగినటువంటి పల్నాటి చరిత్రను 10 వందల సంవత్సరాలు తర్వాత ఈ రోజున ఆ చరిత్రకు మూలాధారం అయినటువంటి మూల పురుషుడు యొక్క విగ్రహాన్ని ఆవిష్కరించటానికి భూమి పూజ చేసుకున్న మీ అందరికీ ధన్యవాదాలు. పల్నాడు చరిత్ర మినీ భారతం లాంటిది. భారతానికి ఎన్ని ఘట్టాలు ఉన్నాయో. పల్నాడు చరిత్రకి అన్ని ఘట్టాలు ఉన్నాయి. 10 వందల సంవత్సరాల నుంచి చరిత్రకు సంబంధించి ఆనవాలు లేకుండా , చరిత్ర ద్వారా గుణపాటాలు నేర్చుకోకుండా, ఈ ప్రాంతమంతా వైశ్యామ్యాలకు , కక్షలు కార్పన్యాలకు నిలవైనటువంటి పరిస్థితి మనం చూశాం అన్నారు. పల్నాడు చరిత్రకు మూలపురుషుడు అనుగురాజు, పల్నాడు అంటే కక్షలకు కార్పన్యాలకే కాదు. పల్నాడు ప్రాంతానికి సంబంధించి ఒక సామ్యవాద సిద్ధాంతాని ప్రబోధించారు. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం బ్రహ్మనాయుడు, నాయకురాలు నాగమ్మ, అనుగురాజు, మలిదేవరాజు అనేకమైనటువంటి పెద్దలు ఈ ప్రాంతం అభివృద్ధి కోసం పాటుపడ్డారు. పల్నాడు అంటేనే కక్షలకు కార్పన్యాలకు నిలయమని, పల్నాడు ప్రాంతంలో సామ్యవాదాన్ని పెంపొందించడం జరిగింది. ఆనాడు బ్రహ్మనాయుడు కులాలకు అతీతంగా, మతాలకతీతంగా, వర్గాలకు అతీతంగా సహపంతి భోజనాలు పెట్టించారు. మనమంతా మనుషులు మే అని ఒక సామ్యవాద సిద్ధాంతాన్ని పల్నాడు ప్రాంతంలో అమలు చేసిన సంగతి మీ అందరికీ తెలిసిందే అన్నారు. యాదవ సోదరులందరికీ నేను ఒకటే మనవి చేస్తున్నా.. అనుగురాజు విగ్రహాన్ని స్థాపించి, మన వారసులుగా, మన వారసత్వంగా ఆయన ఘనతను ఆశయాలతో కొనసాగిద్దాం అన్నారు. పల్నాడులో ఉన్న రెండు నియోజకవర్గాల్లో మన యాదవులే కొట్లాటతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కమిటీలో ఉన్న పెద్దలు కూడా కొట్లాటలు గురించి ఒక్కసారి ఆలోచించమనిమనవి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులందరూ పాల్గొన్నారు.

---

# ఘనంగా శ్రీ శ్రీ జయంతి వేడుకలు

## - కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్




పెదకాకాని మేజర్ న్యూస్ :- పెదకాకాని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీరంగం శ్రీనివాసరావు 115 వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్లాసులను ప్రారంభించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు ఏ. గోపాలరావు, రిసోర్స్ పర్సన్ పాటిపండ్ల హనీ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మే 2న శ్రీ శంకర జయంతి

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నులకపేట లోని శ్రీ చైతన్య తపోవనం 28వ వార్షికోత్సవం సందర్భంగా మే 2వ తేదీన ఆదిశంకరా చార్యుల జయంతి ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ మాత శివానంద సరస్వతి తెలిపారు. బుధవారం నులకపేటలోని శ్రీ చైతన్య తపోవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మే 2వ తేదీన ఆదిశంకరా చార్యుల జయంతి సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ శంకర పాదుకార్చన, తొమ్మిది గంటలకు శంకర శరణాగతి, సాయంత్రం నాలుగు గంటలకు నృత్యార్చన, ఆరు గంటలకు శ్రీ శంకర కృపా అమ్మ సందేశం, ఏడు గంటలకు నృత్య నీరాజనం, రాత్రి ఎనిమిది గంటలకు ప్రసాదాలను పంపిణీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులందరూ విచ్చేసి కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు.

---

# పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు

## - పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**

పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ పోలీసు శాఖలో చేరి గత 32 సంవత్సరాల కాలం పాటు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన స్ బి(స్పెషల్ బ్రాంచ్) రైటర్ గా విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై (ఏ స్ ఐ -2838,జీవీస్సార్ ఆంజనేయులు) ను బుధ వారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వారి సాధకబాధకాల్లో మమేకమై సేవలందించే అవకాశం పోలీసుశాఖ లోనే అధికంగా ఉంటుందన్నారు. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 32 సం'ల కాలం పాటు పోలీసుశాఖ లో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు.పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగ అనంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు, ప్రఖ్యాతలు తెస్తాయన్నారు.ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని



అన్నారు.సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని, వచ్చిన నిధులను జాగ్రత్తగా ఉపయోగించు కోవాలని,ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పి జె వి సంతోష్, వెల్ఫేర్ ఆర్.ఐ ఎల్. గోపీనాథ్ ,ఏ ఏ ఒ టి.దుర్గా ప్రసాద్, పల్నాడు జిల్లా పోలీసు సంఘ అధ్యక్షులు టి.మాణిక్యాల రావు , సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

# టీడీపీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు నాయకులతో సమీక్ష

## గురజాల ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**



గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గం పరిధిలోని మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, నాయకులతో సమీక్షా సమావేశంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ సమా వేశంలో అనగా శుక్రవారం నాడు నవ్యాంధ్ర సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరుగనున్న అమరావతి రాజధాని పునః ప్రారంభ కార్యక్రమానికి వచ్చే కార్యకర్తలు, నాయకులు, యువత, మహిళలకు అవసరమైన ఏర్పాట్ల గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. గురజాల నియోజకవర్గం లోని ఉమ్మడి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీగా అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలివచ్చి, ఈ కార్యక్రమంలో పాలుపంచు కోవాల్సిందిగా యరపతినేని కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి, గురజాల నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకి చెందిన మండల పార్టీ కన్వీనర్లు,రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు, మహిళలు పాల్గొనడం జరిగింది.

## కార్యకర్త కుటుంబం గురించి ఆలోచించే పార్టీ టీడీపీ

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణం, 13వ వార్డులో ఇటీవల (13-02-2025) యాక్సిడెంట్ కి గురై మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త , తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యుడు నడికుడి శివనాగరాజు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండి, ఇన్సూరెన్స్ రూపేణా వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల రూపాయలను ఈరోజు పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అందజేయడం జరిగింది. పార్టీ జెండా మోసే కార్యకర్త గురించి, కార్యకర్త కుటుంబ సంక్షేమం గురించి ఆలోచించే మొదటి పార్టీ తెలుగుదేశం అని. ఇది ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త సగర్వంగా చెప్పుకొనే మాట. భారతదేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తల వారి కుటుంబ సభ్యులకు సహాయనిధిని అందచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ఆధ్వర్యంలో. జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన

**నేటి నుంచి మే8 వరకు పోటీలు నిర్వహణ**

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం. వడ్లమూడి శ్రీ బాలకోటేశ్వర స్వామి ఆశీస్సులతో ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బల ప్రదర్శన. నేటి నుండి వారం పాటు జరుగుతాయని నిర్వాహకులు బుధవారం వెల్లడించారు. కార్యక్రమం గురువారం. సాయంత్రం 5.00 గం. ప్రారంభమవుతుంది. కార్యక్రమాన్ని ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి , ఇతర శాసనసభ్యులు పలువురు తెదేపా నాయకులు పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొంటారు..





# పల్లె సీమల్లో సాంప్రదాయాన్ని ప్రతిబింబించే ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

- గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వెల్లడి
- వీర్లంకమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** ఎద్దుల బల ప్రదర్శన పోటీలు మన తెలుగు సాంప్రదాయాలను తెలియజేస్తాయని గురజాల శాసనసభ్యులు. యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రాత్రి దాచేపల్లి కి సమీపంలోని కారంపూడి అడ్డరోడ్డు వద్ద శ్రీ శ్రీ వీర్లంకమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి 6 వ. సైజు ఎడ్ల బండలాగు బల ప్రదర్శన పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే యరపతినేని గురజాల నియోజకవర్గం, దాచేపల్లి టౌన్, కారంపూడి రోడ్డు లోని శ్రీశ్రీశ్రీ వీర్లంకమ్మ తల్లి దేవాలయం నందు 25వ కొలుపులు తిరుణాళ్ల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తిరునాళ్ల, అమ్మవారి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే పలు పోటీలు ప్రజలను, యువకులను విశేషంగా ఆకట్టుకుంటాయని చెప్పారు. ఎడ్ల బండలాగు బల ప్రదర్శన పోటీలను యరపతినేని ఆసక్తికరంగా తిలకించారు. పల్లె సీమలో చక్కటి వాతావరణాన్ని ప్రతిబింబించే ఇలాంటి పోటీలు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయని ఆయన చెప్పారు. నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ — చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ — గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
జి.బాలాజీ — తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు — గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.